# యేసు తన మొదటి శిష్యులను పిలుచుట

## యేసును వెంబడించడంలోని ఆనందాన్ని పిల్లలకు బోధించండి

పిల్లల వయసుకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన :** ప్రభువా, సువార్తలలో వ్రాయబడిన నీ జీవిత విశేషాలను పిల్లలు ఇతరులతో చెప్పడానికి సహాయంచేయి.

యేసు ప్రభువు తన శిష్యులను పిలిచిన విధానాన్ని వివరించే సంఘటనను కథగా చెప్పడానికి సిద్ధపడండి. మత్తయి 4:18–22 చదవండి. యేసు తన సేవను కొనసాగిస్తూ తన్ను గూర్చిన సువార్తను అంతటా ప్రకటించే నిమిత్తం శిష్యులను ఎన్నుకొన్న విధానాన్ని ఈ వాక్య భాగం వివరిస్తుంది.

ఒక పెద్ద పిల్లవాడు ఈ కథను చెప్పవచ్చు లేదా చదవవచ్చు తర్వాత క్రింది **ప్రశ్నలు అడగండి.** *(ప్రతి ప్రశ్నకు ఎదురుగా జవాబు సూచించబడింది)*

- యేసు పిలువక ముందు పేతురు మరియు ఆంద్రెయ ఏం చేస్తున్నారు? *(18వ వచనం)*
- ఒకవేళ వారు తనను వెంబడిస్తే వారిని ఏ విధంగా మారుస్తానని యేసు చెప్పాడు? *(19వ వచనం)*
- ఆ ఇద్దరు వ్యక్తులు ఎంత సేపటికి స్పందించారు? *(20వ వచనం)*
- ఇంకేఇద్దరు వ్యక్తులు కూడ జాలరులు? *(21వ వచనం)*
- వారు వెంటనే యేసును వెంబడించినప్పుడు వారు పడవలో ఎవరిని వదిలి వచ్చారు? *(22వ వచనం)*



మత్తయి 10:2–4లో ఉన్న పన్నెండు మంది అపొస్తులుల పేర్లను కంఠస్థం చేయండి.

యేసు తన శిష్యులను పిలిచిన కథలోని భాగాలను **నాటికగా ప్రదర్శించండి.**

- సంఘ నాయకులతో కలిసి పిల్లలు నాటికలను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- పెద్ద పిల్లలు కానీ లేదా పెద్దవారుగానీ యేసుప్రభువు, సీమోను, అంద్రెయ పాత్రలను ధరించాలి. ఒకరు కథకునిగా వ్యవహరిస్తూ కథను సమీక్షించి పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో ఏం చెప్పాలో జ్ఞాపకం చేస్తుండాలి.
- చిన్న పిల్లలు యాకోబు, యోహాను వారి తండ్రియైన జెబదయి మరియు ఇతర జాలరుల పాత్రలు ధరించాలి. పెద్ద పెద్ద గిన్నెలను గానీ, బల్లలనుగానీ బోర్లించి పడవలుగాను, తీగలను చేపలుపట్టే వలలుగానూ ఉపయోగించవచ్చు.

**కథకుడు :** కథను పూర్తిగా గాని కొంత భాగంగానీ చెప్పిన తర్వాత “సీమోను అంద్రెయతో ఏదో చెప్తున్నాడు వినండి” అనాలి.

**సీమోను :** (పడవ ప్రక్కన కూర్చొని) సీమోను! చూడు అందరినీ స్వస్థపరుస్తున్న నజరేయుడైన యేసు ఆయనే! ఆయన బోధనలంటే నాకెంతో ఇష్టం కాని మనలాంటి సామాన్యులను కూడ గుర్తించగలిగినంత మంచివాడు మరియు ప్రముఖుడు ఆయన.

**అంద్రెయ :** “అవును సీమోను! యేసు ఎంత మంచి బోధకుడంటే ఆయనకు మన సహాయం అవసరంలేదు.

**యేసు :** “సీమోనూ, అంద్రెయా! రండి! నన్ను వెంబడించండి. మనుషులను పట్టడానికి మీరు నాకు సహాయపడతారు.

**సీమోను, అంద్రెయ :** బయటకు దూకి, వలలు పారవేసి యేసు దగ్గరకు పరుగెడుతారు.

**యేసు :** యోహానూ, యాకోబూ మీరు కూడా రండి నన్ను వెంబడించండి.

**యోహాను, యాకోబులు :** పడవ నుండి దూకి యేసు వద్దకు పరుగెత్తుతారు.

**జెబదయి :** వారు తండ్రినైన నన్ను ఈ పనంతా ఒంటరిగా చేసుకోమని వదలివెళ్ళారు. పోనీలే! ఇది మంచికే జరిగిందనుకుంటాను.

**ఇతర జాలరులు :** నాటిక ప్రారంభంలో వీరంతా నేలమీద కూర్చొని ఉంటారు. జెబదయి మాట్లాడుతున్నప్పుడు లేచి నిలబడి యాకోబు, యోహానుల వైపు చేతితో చూపిస్తూ “ఎంత బుద్ధిలేని వారు! తమ పడవలు వదిలివెళ్ళారు” అని గానీ లేదా “ఆ బోధకున్ని వెంబడించడానికి మంచి జీవనాధారాన్ని వదులుకొంటున్నారు” అని కానీ చెప్పాలి.

**కథకుడు :** నాటిక ప్రదర్శించడం అయిపోయిన తర్వాత సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటిక పెద్దల ముందు ప్రదర్శిస్తే వారు పెద్దలను పైన ఇవ్వబడన ప్రశ్నలు అడగవచ్చు.

**పటము :** ఒక చేప పటాన్ని గీసి, పిల్లలు దానిని తిరిగి గీసేలా చూడండి.



- పెద్ద పిల్లలు ఒక పడవ బొమ్మ గీయడానికి ఇష్టపడవచ్చు.



- ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి. మనుషులను పట్టే పనిని దేవుడు మనకెలా అప్పగిస్తాడో అవి చూపిస్తాయని వివరించాలి.

యేసును వెంబడించడానికి సహాయపడుతూ విశ్వాసులు మనుషులను పట్టే జాలరులుగా ఎలా పనిచేస్తారో వివరించే ఉదాహరణలను చెప్పమని పిల్లలను అడగండి.

**కవిత :** రోమా 8:35–39లోని వాక్యాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

కథలో యేసు పలికిన మాటలను ఉపయోగిస్తూ పెద్ద పిల్లలు ఒక కవితగానీ లేదా పాటగానీ వ్రాయాలి.

**కంఠత వాక్యం :** యోహాను 15:16

**ప్రార్థన :** తండ్రియైన దేవా, నీ శిష్యులుగా ఉండడానికి మమ్మును ఎన్నుకొన్నందుకు వందనాలు. మేము నీకు విధేయులమై నీవు చెప్పినట్టుగా ఫలించాలని ఇష్టపడుతున్నాం. మేము నీ పిలుపుకు వెంటనే లోబడి మనుషులనుపట్టే జాలరులముగా ఉండడమెలాగో నేర్చుకోవడానికి సహాయం చేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net